685) గుండక్రియ

ప॥ కడనుండి రావు కానివి నైనవి । వుడుగనిదయ నీదొకటే కలది ॥

******************************************************************************



******************************************************************************

చ॥ హరి నీచక్రంబంటినయపుడే । సొరిది నసురలే సురలైరి ।
నిరతపుచీకటినిండినమింటను । వెరవున రవిచే వెలుగైనట్లు ॥
చ॥ తతి నీనామము దలచినవారి । అతిపాపమె పుణ్యంబాయ ।
గతియై పరుసముగదిసినలోహమె । ప్రతిలేక ధరణి బసిడియైనట్లు ॥
చ॥ కొంకక నిను నిటు గొలిచినమనుజులె । అంకెల శుకాదులైనారు ।
యింకను శ్రీవేంకటేశ నీజగము । సంకల్పమే మోక్షంబై నిలిచె ॥